# లూకా సువార్తలో యేసు పరిచర్య

## (Jesus' Ministry in Luke)

ఎ. దేవుని నిబంధనలు క్రైస్తవుల కొరకు యేసుక్రీస్తు చేత సంపూర్తి చేయబడ్డాయి.

1. లూకా 1:31-33,69; 2:4,11; 3:31,33.

"ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన (యేసు) కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతము లేనిదైయుండును." యెరూషలేములోనికి యేసు పట్టాభిషేక ప్రవేశమును 19:28-44లో చూడండి.

2. 1:54,55,73; 3:34. "అబ్రాహామునకును అతని సంతానమునకును యుగాంతము వరకు తన కనికరము చూప జ్ఞాపకము చేసికొందునని మన పితరులతో సెలవిచ్చినట్టు ఆయన తన సేవకుడైన ఇశ్రాయేలునకు సహాయము చేసెను."

3. 2:32; 13:28-30. "అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను."

4. పరిశుద్ధాత్మ శక్తి యొక్క వాగ్దానం.

| | |
|---|---|
| ఎ. 1:15. బాప్తిస్మమిచ్చు యోహాను. | అతడు పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై. |
| బి. 1:35. మరియ. | పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును. |
| సి. 1:41. ఎలీసబెతు. | ఎలీసబెతు పరిశుద్ధాత్మతో నిండుకొనెను. |
| డి. 1:67. జెకర్యా. | జెకర్యా పరిశుద్ధాత్మపూర్ణుడై యిట్లు ప్రవచించెను. |
| ఇ. 2:26. సుమెయోను. | అతనికి పరిశుద్ధాత్మచేత బయలు పరచబడియుండెను. |
| ఎఫ్.3:16. యేసుక్రీస్తు. | ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మ మిచ్చును. |
| జి. 4:1,14,18. | యేసు పరిశుద్ధాత్మ పూర్ణుడైయుండెను. |
| హెచ్.12:10. | పరిశుద్ధాత్మను ఎవ్వరూ దూషించకూడదు. |

బి. కథానాయకుడైన యేసుక్రీస్తు విరోధియైన అపవాది చేత శోధించబడెను (4:1-13). "అని వ్రాయబడియున్నది" అనే మాటతో యేసు చాలా తేలికగా అపవాదికి ప్రత్యుత్తరం ఇచ్చెను. ఆయన లేఖనాలను చూపిస్తూ ఆ మాట చెప్పడం జరిగింది.

1. మనుష్యుడు రొట్టె వలన మాత్రమే జీవించడు. లూకా 4:4; ద్వితీయోప. 8:3.
2. నీ దేవుడైన ప్రభువునకు మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను. లూకా 4:8; ద్వితీయోప. 6:13.
3. నీ దేవుడైన ప్రభువును శోధింపవలదు. లూకా 4:12; ద్వితీయోప. 6:16.

సి. క్రింద ఉన్న లేఖనములు యేసు బోధలను గూర్చి ఉన్నాయి. అయితే వాటికి కొంత వ్యాఖ్యానము కలుపబడింది. అవి లూకా సువార్త గుండా ఒక మార్గదర్శిగా పని చేస్తాయి; అయినా సరే, మనం అపొస్తలుల కార్యములు చదువుచుండగా మనం జ్ఞాపకం ఉంచుకోవాలనుకుంటున్న బోధలు అవే. యూదులను మరియు అన్యులను అనేక మంది ప్రజలను మార్చడానికి యేసు బోధించిన దానినే అపొస్తలుల కార్యములలోని ఉపదేశకులు బోధించారు. యేసు బోధించిన బోధ ఆయన కట్టిన తన సంఘానికి పునాదిగా మారింది. అపొస్తలుల కార్యములలోని యేసు సువార్తీకరణ కార్యక్రమాన్ని మనం పూర్తిగా గ్రహించే నిమిత్తం వీటిని మన మనస్సులో ఉంచుకోవాలని కోరుతున్నాము.

1. యేసు క్రొత్త నిబంధనయందలి జీవ నియమమును బోధించాడు (హెబ్రీ. 8:10). "ఆయన వాక్యము అధికారముతో కూడినదైయుండెను గనుక వారాయన బోధకు ఆశ్చర్యపడిరి." 4:32. దేవుడు మానవులను ఎందుకు మరియు ఎలా సృజించాడు అనే సందర్భములో ఆయన బోధ ఉండెనుగనుక ఆయన అధికారముతో దేవుని వాక్యాన్ని బోధించెను (5:1). మానవుల హృదయము, మనస్సు మరియు ప్రవర్తన అనేవి యేసుక్రీస్తు సువార్తకు ఆత్మీయ సందర్భముగా ఉన్నాయి.
2. యేసు యొక్క పరలోక ఆజ్ఞ:

   "నేనితర పట్టణములలోను దేవుని రాజ్య సువార్తను ప్రకటింపవలెను; ఇందు నిమిత్తమే నేను పంపబడితినని వారితో చెప్పెను." 4:43. **యేసు తన శిష్యులను సువార్తీకరణ ఆత్మతో ప్రేరేపించెను.** "భయపడకుము, ఇప్పటి నుండి నీవు మనుష్యులను పట్టువాడవై యుందువని సీమోనుతో చెప్పెను." 5:10
3. యేసు బోధలకు పరిసయ్యులు ప్రతి స్పందించిన ప్రతికూల విధానం ఆయన శ్రోతలకు పితరులు చెప్పిన పలు సంగతుల సమాచారాన్ని తెలియజేసెను. అంటే, వారు కొంత

అధిక శక్తిగల వర్తమానములను పొందారు, క్రింది సందర్భంలోవలె "నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పుట సులభమా? -నీవు లేచి నడువుమని చెప్పుట సులభమా? అయితే పాపములు క్షమించు టకు భూమి మీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొన వలెను." 5:23,24. యేసు స్వస్థపరచటానికి మరియు పాపములను క్షమించటానికి రెండింటి విషయములోను అధికారమును కలిగియున్నాడు. **"నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను." 5:32.** ఆయన ఒకని పాపమును గుర్తించగలడు మరియు వారొకవేళ మారుమనస్సు పొందితే ఆయన వారి పాపమును క్షమించగలడు. ఆయన తాను గుర్తించిన పాపం కొరకు తనను తాను బలిగా అర్పించుకొనక ముందే ఆయన ఈ శక్తిని కలిగియున్నాడు (హెబ్రీ. 9:14; 11:39,40). యేసుక్రీస్తు "పాప పరిహారార్థబలి"గా మారకముందే నమ్మకస్థులైన మారు మనస్సు గల పాపులు "క్రెడిట్ కార్డు" వలె పాప క్షమాపణను పొందియున్నారు. నేటి నమ్మకస్థులైన మారుమనస్సు పొందిన పాపుల నిమిత్తము తమ పాపములకు తగిన మూల్యం ముందుగానే "ప్రిపెయిడ్" వలె చెల్లించబడింది.

4. "పెండ్లి కుమారుడు తమతో ఉన్నంతకాలము పెండ్లి ఇంటివారి చేత మీరు ఉపవాసము చేయింపగలరా?" దేవుని రాజ్యమందలి "సమస్తము క్రొత్తవి" అనే నిర్వాహకత్వము పరివర్తనం చెందుతుందని చూపించడానికి యేసు ఒక ఉపమానమును ఉపయోగించెను (5:36-39). పరివర్తన చెందు కొన్ని సంగతులు:
   - ఎ. మనుష్యకుమారుడు విశ్రాంతి దినమునకును యజమానుడు. 6:5
   - బి. విశ్రాంతి దినమున ఏది న్యాయమైనది: "మేలు చేయుట ధర్మమా కీడు చేయుట ధర్మమా? ప్రాణ రక్షణ ధర్మమా ప్రాణ హత్య ధర్మమా?" 6:9. యేసు యొక్క పరిచర్య అనేది "వాస్తవ జీవితం"గా ఉన్నది. అది మతపరమైన ఆచారం కాదు. 13:10-17 చూడండి.

5. కొండ మీద ప్రసంగము అని తరచూ పిలువబడేదిగా ఉన్న యేసు బోధల లోని కొన్నిటిని మత్తయి పటిష్టంగా నిర్వహించాడు. లూకా కూడా తన సువార్త అంతటిలో ఇవే బోధలను అన్వయించి బీదలకు అనుకూలంగా కొంత వరకు సమకూర్చాడు. 6:20-49
   - ఎ. 20-23. బీదవారికి మరియు ద్వేషించబడి వెలివేయబడిన వారికి ప్రోత్సాహము.
   - బి. 24-26. ధనవంతులకు మరియు గర్విష్టులకు శ్రమ.
   - సి. 27-36. ఫలమును ఫలించటం అనేది ఇతరులను ప్రేమించటమే. యేసు "కొలబద్ధ"ను "మీ శత్రువులను ప్రేమించుడి" అనేమాట వరకు పెంచాడు. బహుమానం: "మీరు సర్వోన్నతుని కుమారులై యుందురు."
   - డి. 37-45. ఖండించే న్యాయాధిపతిగా మారవద్దు, దానికి బదులు క్షమించండి. ఇతర ప్రజలతో నీవు ఎలా వ్యవహరిస్తావో అలాగే దేవుడు నీ యెడల వ్యవహరిస్తాడు. అతని లేక ఆమె ఫలాన్ని బట్టి ఒక వ్యక్తిని గూర్చి తీర్పు తీర్చండి.

6. "స్త్రీలు కనిన వారిలో యోహాను కంటె గొప్ప వాడెవడును లేడు. అయినను దేవుని రాజ్యములో అల్పుడైనవాడు అతని కంటె గొప్పవాడని మీతో చెప్పు చున్నాను." 7:28. క్రీస్తునందున్న దేవుని సమాధానపరచు పరిచర్య దేవుని పిల్లల స్థితిని గృహ నిర్వాహకుల నుండి మరియు సంరక్షకుల నుండి పూర్తి హక్కులతో దేవుని కుమారులుగా మార్చడం జరిగింది (రోమా 5:11; గలతీ. 4:1-6). సమాధానపరచు పరిచర్యను ఆనందించటానికి యోహాను ఎక్కువ కాలం బ్రతకలేదు. యేసును స్వీకరించిన వారికి మరియు ఆయనను తృణీ కరించిన యూదుల మధ్య యోహాను బాప్తిస్మము విభజించే వరుసగా మారింది. 7:29,30; 20:3-8.

7. ప్రజల "బాహ్య దృష్టి"ని గూర్చి యేసు కట్టిన విలువ: పెద్దవారు తరచూ పెద్దవారైన తమ శరీరాలలో చిన్న పిల్లలవలె ఉంటారు. 7:31-34. మరి పరిపక్వత చెందిన వ్యక్తి ఎవరు? "అయినను జ్ఞానము జ్ఞానమని దాని సంబంధులందరిని బట్టి తీర్పు పొందుననెను." 7:35. వారి ఫలమును బట్టి మీరు వారిని తెలుసుకుంటారు.

8. ప్రేమ మరియు క్షమాపణ మధ్య ఉన్న సంబంధమును బోధించటానికి యేసు ఒక ఉపమానాన్ని ఇచ్చాడు. సూత్రం: క్షమాపణ ప్రేమను పురికొల్పు తుంది. 7:40-50. దేవుడు క్షమించినాడు మరియు ఇప్పుడు క్రైస్తవులను క్షమిస్తున్నాడు.

9. "యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంబించి ఓపికతో ఫలించువా"రికి (4వ రకపు నేల) ఉపమానములలో యేసుచేత దేవుని రాజ్యమందలి మర్మములు బయలుపరచబడ్డాయి. దేవుని ప్రజలందరూ ఇలాగే ఉండాలని బాప్తిస్మమిచ్చు యోహాను హెచ్చరిస్తూ అతడు తెలియ జేసిన మాదిరిగల ప్రజలు వీరే. ప్రజలు ఈ నాలుగు విభాగాలలో ఏదో ఒక దానిలో నివసిస్తారు: 8:10,15. "విత్తనము దేవుని వాక్యము." లూకా 8:11. "ఎవడైనను రాజ్యమును గూర్చిన వాక్యము వినియు." మత్తయి 13:19. యేసు కుటుంబ సభ్యులు ఫలాన్ని ఫలించేవారైయున్నారు. "దేవుని వాక్యము విని, దాని ప్రకారము జరిగించు వీరే నా తల్లియు నా సహోదరులునని వారితో చెప్పెను." 8:21

10. సేన అనే దయ్యముల చేత పీడించబడిన వ్యక్తి యేసు ద్వారా స్వస్థత పొందిన తర్వాత అతడు గెరసీనీయుల దేశంలో ప్రకటించేవానిగా మారి పోయాడు. అతని కొరకైన యేసు

యొక్క ఉపదేశకుని తర్ఫీదు ఒక్క మాటలో సంక్షిప్తపరచబడింది. "నీవు నీ యింటికి తిరిగి వెళ్లి, దేవుడు నీ కెట్టి గొప్ప కార్యములు చేసెనో తెలియజేయుమని వానితో చెప్పి వానిని పంపివేసెను." 8:39. మనకిది గ్రహింపు అయ్యిందా? 1 పేతురు 3:13-16 చూడండి. దేవుని రాజ్యసువార్తను ప్రజలు ఆహ్వానించని సమయంలో "మీ పాద ధూళి దులిపి వేయుడి" అనే సువార్తీకరణ సూత్రాన్ని యేసు స్థాపించాడు. 9:5. ప్రజల్ని మార్చడానికి ఒకేఒక పద్ధతి ఏమిటంటే "రాజ్యమును ప్రకటించుట."

11. "నేనెవడనని జనసమూహములు చెప్పుకొనుచున్నారని" యేసు అడిగాడు. పేతురు సరియైన జవాబు ఇచ్చాడు -"నీవు దేవుని క్రీస్తువనెను." 9:18-27
    - ఎ. ఆ తర్వాత యేసు తాను మోయబోతున్న అక్షరార్థమైన భౌతిక సిలువను గూర్చి మాట్లాడెను 22వ వచనం.
    - బి. మన "ఆత్మలను" రక్షించుకునేలా మన ఆత్మీయ సిలువనెత్తు కోవాల్సిన అవసరం ఉందని యేసు తన అనుచరులకు ఆజ్ఞ ఇచ్చెను. 22-27 వచనాలు.
    - సి. యేసు శిష్యునిగా ఉండటానికి అతిశయించుడి. 26 వచనం.
12. యేసు, మోషే మరియు ఏలియాలు కలిసి మహిమగల తేజస్సులో ప్రత్యక్ష మయ్యారు. పేతురు వారిని సమానులుగా ఎంచి చూడాలని కోరాడు; అయినప్పటికినీ, దేవుడు మేఘములో నుండి మాట్లాడెను, "ఈయన నే నేర్పరచుకొనిన నా కుమారుడు; ఈయన మాట వినుడి..." 9:35. భూమి మీద యేసువలె ఉన్న మనుష్యుడు ఎవ్వరూ లేరు
13. ఎవరు గొప్పవారు? ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరుతున్నారు. యేసు యొక్క జవాబు; "ఈ చిన్న బిడ్డను నా పేరట చేర్చుకొనువాడు నన్ను చేర్చు కొనును, నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవానిని చేర్చుకొనును, మీ అందరిలో ఎవడు అత్యల్పుడైయుండునో వాడే గొప్పవాడని వారితో చెప్పెను." 9:46-48
14. ఒక జీవిత సూత్రము: "మీకు విరోధికాని వాడు మీ పక్షమున నున్నవాడే." 9:50. ఈ రకమైన వైఖరి కలిగియుంటే ఒక వ్యక్తి చాలా మంది స్నేహితులను కలిగియుంటాడు. 9:50
15. సిలువను మోస్తున్న యేసు శిష్యుని లక్షణాలు. 9:57-63
    - ఎ. భౌతిక సుఖం అనేది ప్రాముఖ్యమైనది కాదు. 58 వచనం.
    - బి. రాజ్యమును ప్రకటించుట అన్నింటి కంటే అతి ప్రాముఖ్యమైన విషయం. 60 వచనం.
    - సి. "నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడుకాడని వానితో చెప్పెను." 62 వచనం. అయితే మరో ప్రక్క చూస్తే క్రైస్తవులకు పదవీ విరమణ కార్యక్రమం లేదు. హెబ్రీ. 4:10,11
16. "కోత విస్తారముగా ఉన్నది గాని పనివారు కొద్దిమందియే; కాబట్టి కోత యజమానుని తన కోతకు పనివారిని పంప వేడుకొనుడి." 10:2. యేసుక్రీస్తు యొక్క రాజరికము క్రింద ఇది సువార్తీకరణ యొక్క ప్రస్తుత వాస్తవికత ఆర్థిక సహాయాన్ని గూర్చిన వాగ్దానము లేకపోవడాన్ని దయచేసి గమనించండి.
    - ఎ. "ఇదిగో తోడేళ్ల మధ్యకు గొఱ్ఱె పిల్లలను పంపినట్టు నేను మిమ్మును పంపచున్నాను." 3 వచనం.
    - బి. సాతాను ప్రత్యక్షత 18 వచనం.
    - సి. "దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడియున్నవని సంతోషించుడని వారితో చెప్పెను." 20 వచనం.
    - డి. "మీరు చూచుచున్న వాటిని చూచు కన్నులు ధన్యములైనవి."23 వచనం.
17. నా పొరుగు వాడెవడు? వేదనలో ఉన్న వ్యక్తి పట్ల ప్రజలు ఎలా ప్రతిస్పందిం చారో తెలియజేసే ఒక ఉపమానమును చెప్పటం ద్వారా యేసు ఈ ప్రశ్నకు జవాబు చెప్పాడు. 10:25-37. జవాబు ఏమిటంటే, "జాలి పడినవాడే" పొరుగువాడు.
18. "ప్రభువా... ప్రార్థన చేయ నేర్పుమని ఆయన నడిగెను." "తండ్రీ నీ నామము పరిశుద్ధపరచబడును గాక, నీ రాజ్యము వచ్చును గాక." కొన్ని ప్రతులలో ఇలా ఉంది, "నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక." 11:1-13
19. "అగ్ర పీఠ" మనస్తత్వము మరియు ఉద్దేశము కలిగిన నాయకులకు యేసు ఒక హద్దు పెట్టాడు. 11:37-54
    - ఎ. పరిసయ్యులలో ఉన్న శ్రమ కలిగించే మూడు సంగతులు:
        1) "న్యాయమును దేవుని ప్రేమను విడిచి పెట్టుచున్నారు." 42 వచనం.
        2) "అగ్ర పీఠములను... కోరుచున్నారు" 43 వచనం.
        3) "మీరు కనబడని సమాధులవలె ఉన్నారు." అంటే, మీ జీవితాలు ఫలించేవిగా లేవు. 44 వచనం.
    - బి. "ధర్మశాస్త్రోపదేశకుల"లో ఉన్న మూడు శ్రమ కలిగించే సంగతులు.
        1) మోయ శక్యము కాని బరువులను మీరు ప్రజల మీద మోపుదురు గాని వారికి సహాయము చేయరు. 46 వచనం.

2) మీరు దేవుని ప్రవక్తలను చంపువారు. 47-51 వచనాలు.

3) "మీరు జ్ఞానమను తాళపు చెవిని ఎత్తికొని పోతిరి; మీరును లోపల ప్రవేశింపరు, ప్రవేశించువారిని అడ్డగింతురని చెప్పెను." 52 వచనం.

20. పరిశుద్ధాత్మకు వ్యతిరేకమైన దూషణ క్షమించబడజాలదు. 12:10

21. ధనాపేక్షతో ఉన్న మన సమస్యలను పరిష్కరించడానికి యేసు యొక్క "విశ్వాస సంగతులు" మనకు సహాయం చేస్తాయి. 12:13-48

ఎ. "ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను." 15 వచనం.

బి. ఒక ఉపమానము. ఒక ధనవంతునికున్న రెండు అవకాశములు.

1) "ప్రాణమా... తినుము, త్రాగుము, సంతోషంచుము" అను గురితో ధనాన్ని పోగు చేసుకుని చనిపోవడం.

2) లేదా, దేవుని యెడల ధనవంతునిగా మారే త్రోవను సంపాదించుట. త్రోవపై నిలిచియుండటానికి మనకు యేసు బోధలలో విశ్వాసము అవసరం.

22. ఆత్మీయ ఎదుగుదల అనేది ఒక ఆవగింజ మరియు పులుపిండి పని చేసే సాధారణ విధానానికి సమానమైనది. ఒక్కసారి దేవుని వాక్యము విశ్వాసము చేత అంగీకరించబడితే, లోపల నుండి బయటికి పరిశుద్ధపరచబడు ప్రక్రియ మన ఆత్మలో అంటే మన "స్వభావం" (self) లో ప్రారంభమువుతుంది.

23. "ప్రభువా, రక్షణ పొందువారు కొద్దిమందేనా?" (13:23). రక్షింపబడనొల్లని క్రైస్తవులకు యేసు ఇచ్చే జవాబు: "మీరెక్కడివారో మిమ్మును ఎరుగనని" చెప్పడం జరుగుతుంది (13:25). ప్రవక్తలతో పాటు అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబులతో రాజ్యమందు స్థానం సంపాదించుకోమని యేసు అన్యులను ఆహ్వానించెను. 13:28-30. ఎఫెసీ. 2:11-13 చూడండి. "ఓ యెరూషలేమా, ఓ యెరూషలేమా." మానవులకు అవకాశము ఇవ్వ బడినది. ప్రజలు తమ చిత్తాన్ని దేవుని చిత్తానికి అప్పగించుకోవాలని ఆయన ఎదురు చూస్తున్నాడు. మన హృదయమము యొక్క బంధకాలు లోపలనే ఉన్నాయి. 13:32-35

24. మహిమ, ఘనత మరియు సమాధానము కొరకైన ఒక స్వాభావిక అవసరతను మానవులు కలిగియున్నారు. నమ్మకస్థులైన క్రైస్తవుల వారసత్వము, పైన చెప్పబడిన మూడింటికి నిత్యమైన సంతృప్తిని ఇస్తుంది. 14:12-14. ఇది నిత్య జీవము (రోమా 2:10). అయితే ఇప్పుడు ఈ అవసరతల కొరకు కొంత సంతృప్తిని ఎలా పొందవచ్చునో యేసు పరిసయ్యులకు వివరించాడు. వాస్తవానికి, ఈ అవసరతల కొరకు సంతృప్తిని పొందడానికి యేసు సూత్రాలను గనుక మన గురిగా చేసుకోకపోతే, మనం ఎప్పటికీ సంతృప్తిని పొందలేము.

25. "తిరిగి జన్మించు" ప్రక్రియలో భాగంగా మారుమనస్సు పొందటం అంటే ఏమిటో దానిని గూర్చి యేసు చేసిన బోధలు.

ఎ. దేవుని రాజ్యము కుటుంబము కంటె ఉన్నతంగా హెచ్చించబడాలి. 14:26

బి. ప్రతి శిష్యుడు అతడు, ఆమె తన సొంత సిలువను తప్పక మోయాలి. 14:27

సి. మనము ఉప్పు వలె పని చేసే నిమిత్తం సమస్తమును విడిచి పెట్టాలి. 14:33,34

డి. మనము యేసుక్రీస్తుకు శిష్యులముగా ఉండుటకు నిర్ణయించుకొనక ముందు, పైన ఉన్న సందర్భాన్ని మనం తప్పక పరిగణించేలా చేసే రెండు ఉపమానములను యేసు తెలియజేసాడు. 14:28-32

26. లోకమునకు సువార్తను తీసుకు వెళ్లాలనే యేసు ఆజ్ఞ యొక్క బాధ్యతను క్రీస్తు సంఘములు అంగీకరించినప్పుడు పరలోకమందు ప్రతిస్పందన క్రింది విధంగా ఉంటుంది. 15:1-32. 2 కొరింథీ. 2:14-17 చూడండి.

ఎ. "అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషము కంటె మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును." 7 వచనం.

బి. "అటువలె మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నాననెను." 10 వచనం.

సి. "మనము సంతోషపడి ఆనందించుట యుక్తమే; ఈ నీ తమ్ముడు చనిపోయి తిరిగి బ్రదికెను, తప్పిపోయి దొరికెనని అతనితో చెప్పెను." 32 వచనం.

27. "మీరు దేవునిని సిరిని సేవింపలేరని చెప్పెను." 16:1-15 ఈ సూత్రము ఒక ఉపమానము లోను మరియు సూటిగా ఉన్న క్రింది మాటలలోను యేసు చేత పని చేయబడినది:

ఎ. "అన్యాయపు సిరి వలన మీకు స్నేహితులను సంపాదించుకొనుడి; ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదిలిపోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మును చేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను." 9 వచనం.

బి. "మీరు పరుల సొమ్ము విషయములో నమ్మకముగా ఉండని యెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును?" 12 వచనం.

సి. "మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యము." 15వచనం.

సంగతి: మనం కలిగియున్న ఈ "ఘనముగా ఎంచబడే" న్యాయ సమ్మతమైన బిరుదు దేవునికి సంబంధించినదై యున్నది. ప్రజలు పరలోకమందు ఒక నివాసాన్ని కలిగియుంటారు. ఇక్కడ పని చేసేదంతా ఏమిటంటే పరలోకానికి ఎలా వెళ్లాలో దాని గూర్చినదైయున్నది.

28. ధనవంతుడు మరియు లాజరు కథ. 16:19-31

మనం నేర్చుకునే వాస్తవాలు:

ఎ. ప్రజలు చనిపోయినప్పుడు వారు ధనవంతుడు వెళ్లిన వేడిమి గల మరియు వేదన గల స్థలానికి వెళ్తారు.

బి. లేదంటే మనం అబ్రాహామునకు నివాసము గల చోటైన సౌఖ్యవంతంగా ఉన్న స్థలానికి వెళ్తాము.

సి. ఒక దాని నుండి మరొక దానికి దాటి వెళ్లడం అనేది లేదు.

29. మరొక వ్యక్తి పాపం చేసేలా కారణమయ్యే వ్యక్తికి శ్రమ. 17:1-3
30. నీ సహోదరుడు తప్పిదము చేసిన యెడల అతని గద్దించుము; అతడు మారుమనస్సు పొందిన యెడల అతని క్షమించుము. 17:3
31. మీరు ఆవగింజంత విశ్వాసము గలవారైతే. 17:6
32. దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది. 17:21
33. "మనుష్యకుమారుడు" హఠాత్తుగా వచ్చును. 17:24. నోవహు దినములలోను మరియు సొదొమ దినములలోను జరిగినట్లు ప్రజలు తమ పనులలో తలమునకలవుతారు. 17:26-37
34. అన్యాయమైన శ్రమ కలిగినప్పుడు రెండు అవకాశాలున్నాయి: ప్రార్థించుట లేదా వదిలిపెట్టుట. 18:1-8
35. చిన్న బిడ్డలను నా (యేసు) యొద్దకు రానియ్యుడి. 18:16
36. ఆస్తి గలవారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము. 18:24
37. యేసుకు సేవచేసే వారంతా "ఇహమందు చాలా రెట్లును పరమందు నిత్య జీవమును" పొందుతారు. 18:30
38. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను. 19:10
39. దేవుని రాజ్యము ఒకే సారి ప్రత్యక్షమవుతుందని ప్రజలు తలంచారు. కాబట్టి, యేసు తాను వచ్చేంత వరకు తన శిష్యులు గృహనిర్వాహకులుగా ఎలా సేవచేస్తారో ఒక ఉపమానం తెలియజేసెను (19:11-17). యేసు తన ఉపమానములో క్రైస్తవుల తీర్పు కొరకు మూడు భేదాలను స్థాపించాడు.
40. ఆ యుగంలోను మరియు పునరుత్థానములోను పాలుపంచుకోవడానికి యోగ్యులైనవారు పెండ్లి చేసికొనరు, పెండ్లి కియ్యబడరు. 20:36
41. యెరూషలేములోని దేవాలయ నాశనము మరియు యేసు తిరిగి రావడం. 21:5-36

    యేసు వాగ్దానము: ఆకాశము మరియు భూమి గతించిపోవును, కాని నా మాటలు గతించవు. 21:33
42. 22:19. ఇది మీ కొరకు ఇవ్వబడిన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసి కొనుటకు దీనిని చేయుడి.
43. 22:20. ఈ గిన్నె నా రక్తమువలననైన క్రొత్త నిబంధన.
44. 22:69. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు మహాత్మ్యము గల దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడగును.
45. 23:34. తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము.
46. 23:46. తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను...
47. 24:26. "క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యము కాదా?"
48. 24:48. ఈ సంగతులకు మీరే సాక్షులు. ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసి నది మీ మీదకి పంపుచున్నాను; మీరు పై నుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచియుండుడి.
49. 24:51. వారిని ఆశీర్వదించుచుండగా ఆయన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోకమునకు ఆరోహణుడాయెను.

29-49 వరకు "ఒక్క మాట"తో చెప్పబడిన యేసు పరిచర్య సంగతులన్నీ, మనం అపొస్తలుల కార్యములు చదువుతుండగా చాలా వరకు మన మనస్సులో ఉంచుకోవాల్సిన గొప్ప తలంపులై యున్నాయి. ఈ పాఠంలో ఇంత కంటె ఎక్కువ చెప్పటానికి ఖాళీ లేదు. యెరూషలేము, యూదయ, సమరయ మరియు "భూదింగ తముల వరకు" యేసు చేసే పురికొల్పు సువార్తీకరణను మనం వెంబడిస్తుండగా ప్రభువు మనల్ని దీవించును గాక (అపొ. కార్య. 1:8).

మీ అనుకూలత కోసం ఈ పాఠాన్ని తయారు చేయడం జరిగింది; కాబట్టి, ఈ చర్చాంశనీయమైన పాఠం కోసం ప్రశ్నలు ఏమీ లేవు.